

గోదావరి పుష్కరాలకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

9

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

మంగళవారం | 17 | ఫిబ్రవరి | 2026 | పేజీలు: 10




## హుజురాబాద్ మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా

చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్‌లుగా రోంటాల సుహాసిని, గూడూరి అంజలి

చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను బహిష్కరించిన బిఆర్ఎస్

ప్రమాణ స్వీకారానికి బిజెపి గైర్హాజర్

10




# బల్దియాపై ఎగిరిన కాషాయం జెండా

- మేయర్‌గా కొలగాని శ్రీనివాస్
- డిప్యూటీ మేయర్‌గా సునీల్ రావు
- మేయర్‌గా సామాన్య కార్యకర్తకు దక్కిన గౌరవం
- నగరంలో బిజెపి శ్రేణుల సంబరాలు
- బండికి ధన్యవాదాలు తెలిపిన మేయర్, డిప్యూటీ మేయర్

8

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మేయర్ పదవి సామాన్య కార్యకర్తకు దక్కింది. బీజేపీ పక్షాన 2వ డివిజన్ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ మేయర్‌గా ఎన్నికయ్యారు. డిప్యూటీ మేయర్‌గా మాజీ మేయర్ సునీల్ రావు ఎంపికయ్యారు.





## ప్రజాక్షేత్రంలో ఉద్యమిస్తేనే ప్రజల ఆదరణ

సిపిఐ సీనియర్ నేత చాడ వెంకటరెడ్డి

2



## కోరుట్ల మున్సిపల్ వైస్ చైర్మన్‌గా షాహిదుల్ ఆహాద్

2

మైనార్టీకి గౌరవం కల్పించిన కాంగ్రెస్ పార్టీ చరిత్రాత్మక నిర్ణయం

# కోరుట్ల మున్సిపల్ వైస్ చైర్మన్‌గా షాహిదుల్ ఆహద్

## మైనార్టీకి గౌరవం కల్పించిన కాంగ్రెస్ పార్టీ చరిత్రాత్మక నిర్ణయం



**కోరుట్ల, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):**

కోరుట్ల మున్సిపాలిటీలో రాజకీయ చరిత్రలో మరో కీలక అధ్యాయం చేరింది. మున్సిపల్ వైస్ చైర్మన్ గా షాహిదుల్ ఆహద్ ఎన్నిక కావడం పట్టణ రాజకీయాల్లో విశేష ప్రాధాన్యత సంతరించుకుంది. ఎలక్షన్‌కు కేవలం రెండు నెలల ముందే రాజకీయా ల్లోకి అడుగుపెట్టిన షాహిద్, అతి తక్కువ కాలంలోనే ప్రజల విశ్వాసాన్ని చూరగొని సంచలన విజయాన్ని నమోదు చేశారు. 30వ వార్డ్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఘన విజయం సాధించిన షాహిద్, ప్రజా సమస్యలపై స్పష్టమైన దృక్పథం, సేవా భావంతో ముందుకు సాగడం వల్లే ఈ స్థాయికి చేరుకున్నారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఆయన విజయం యువతకే కాదు, రాజకీయాల్లోకి కొత్తగా వచ్చే వారికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ముఖ్యంగా మైనార్టీ వర్గానికి వైస్ చైర్మన్ పీఠాన్ని అందించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం, సమానత్వం పట్ల తన నిబద్ధతను మరోసారి చాటింది. మైనార్టీలకు రాజకీయంగా తగిన ప్రాతినిధ్యం కల్పించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కాంగ్రెస్ నాయకులు వెల్లడించారు. ఈ సందర్భంగా పట్టణవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేస్తూ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్ మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన బాధ్యతను నిజాయితీగా నిర్వర్తిస్తూ కోరుట్ల అభివృద్ధి కోసం కృషి చేస్తాను. అన్ని వర్గాలను కలుపుకుని ముందుకు సాగడమే నా లక్ష్యం అని ప్రజా జ్యోతి పత్రిక ద్వారా పేర్కొన్నారు. కోరుట్ల మున్సిపాలిటీలో ఈ పరిణామం కాంగ్రెస్‌కు బలమైన రాజకీయ బలం, మైనార్టీలకు నమ్మకమైన ప్రతినిధ్యంగా నిలవనుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.







# మహాశివరాత్రి వేడుకల్లో మంత్రి అడ్లూరి



**పెగడపెల్లి , ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):**

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో సోమవారం రోజున భక్తి వాతావరణం నెలకొంది రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్వయంభూ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ అర్చకులు మంత్రికి వేద ఆశీర్వచనాలు అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ముందుగా స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలోని సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన శివుని విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే పవిత్రమైన రోజు అని పేర్కొన్నారు కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు భక్తులు పాల్గొన్నారు.

# ముస్తఫా నగర్‌లో గ్రామ సమైక్య భవన నిర్మాణానికి భూమి పూజ



**గంభీరావుపేట, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి ):**

గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామంలో ఈజీఎస్ నిధుల ద్వారా 10 లక్షల రూపాయల నిధులతో మంజూరైన గ్రామ సమైక్య భవన నిర్మాణానికి సోమవార రోజున సర్పంచ్ బండ సుకన్య పాలకవర్గ సభ్యులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సమైక్య భవనం ద్వారా మహిళా సంఘాలు స్వయం సహాయక సంఘాలు గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు ఒక కేంద్రంగా మారుతుందని, అలాగే భవన నిర్మాణం పూ-ర్తయ్యాక గ్రామానికి మరింత ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ,ఉపసర్పంచ్ శివంది దేవేందర్, వార్డు సభ్యులు చెరిపెల్లి సరస్వతి, దోమకొండ కృష్ణ కాంత్, వీరబోయిన రమేష్ ,అనంత భారతి, చెరిపెల్లి సాగర్, మారబోయిన లావణ్య, దోమకొండ దివ్య, మరియు సిసి బాబు జిల్లా గ్రామ సమైక్య మహిళా సంఘం అధ్యక్షురాలు భాగ్య , వివో అధ్యక్షులు సుజాత, సీఏ భారతి, కొక్కు దేవేందర్ యాదవ్, బండ రమేష్, బండ దేవయ్య తో పాటు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# దానంగా ప్రకటించిన భూమిని అప్పగించిన గౌడ సంఘం నేత



**చొప్పదండి , ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి మండలం కొలిమికుంట గ్రామంలో గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ కోసం జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్ గతంలో దానం చేసిన సంబంధిత భూమి పత్రాలు అందజేశారు. శ్రీనివాస్ గౌడ్ మాతృమూర్తి జననమ్మ పేరున ఉన్న స్వంత భూమి 180 చదరపు గజాల కమర్షియల్ ప్లాట్ ను కొలతలు చేసి గౌడ సంఘ నేతలకు స్వాధీనం చేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం బాధ్యులు శ్రీనివాస్ గౌడ్ ను, తన తండ్రి వెంకటయ్యను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమం లో గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# గల్ఫ్ సేవాసమితి నూతన అధ్యక్షుడిగా జంగ రమేష్






**బుగ్గారం, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):**

బుగ్గారం గల్ఫ్ సేవాసమితి నూతన అధ్యక్షుడిగా జంగ రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానికంగా నిర్వహించిన సమావేశంలో కమిటీ సభ్యులు ఈ నిర్ణయం తీసుకున్నారు. విదేశాల్లో ముఖ్యంగా గల్ఫ్ దేశాల్లో ఉపాధి పొందుతున్న కార్మికుల సంక్షేమం కోసం సమితి కృషి చేస్తుందని నూతన అధ్యక్షుడు తెలిపారు. గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించేందుకు కమిటీ ప్రత్యేక చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. అవసరమైన సందర్భాల్లో ఆర్థిక సహాయం, చట్టపరమైన మార్గదర్శకత్వం, అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యలు అందించేందుకు ప్రత్యేక బృందం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఉపాధ్యక్షులుగా జక్కుల సురేష్, సుంకం గంగారెడ్డి, కోశాధికారిగా నగునూరి సత్తయ్య, సభ్యులుగా సాన మల్లేశం ఎన్నికయ్యారు. ప్రధాన కార్యద ర్శులుగా ఎండి అజ్జు, జక్కుల అమరేందర్ బాధ్యతలు స్వీకరించగా, కార్యదర్శులుగా పోగుల అంజయ్య, సిరిమల్లె శ్రీనివాస్, నగునూరి జగన్, సిరిమల్లె సురేష్, కొడిమ్యాల తిరుపతి, ఏలేశ్వరం నందయ్య, పోగుల రాజేష్, విలాసాగరం ప్రశాంత్, ఎడ్ల శేఖర్‌లను ఎన్నుకున్నారు. ఈ కమిటీ గత ఆరు సంవత్సరాలుగా కొనసాగుతూ వస్తోందని, ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు నిర్వహించి కొత్త కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని గ్రూప్ వ్యవస్థాపకుడు బత్తిని మహేష్ తెలిపారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమమే సమితి ప్రధాన లక్ష్యమని తెలిపారు.

# ప్రజాక్షేత్రంలో ఉద్యమిస్తేనే ప్రజల ఆదరణ




**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి ):**

ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిత్యం ప్రజాక్షేత్రంలో ఉండి ఉద్యమిస్తేనే రానున్న ఎన్నికల్లో ప్రజలు గుర్తించి ఆదరిస్తారని సిపిఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం కరీంనగర్‌లోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో చిగురుమామిడి మండల పరిధిలోని సుందరగిరి, బొమ్మనపల్లి, కొండాపూర్, రేకొండ ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన సిపిఐ ముఖ్య నాయకుల సమావేశం జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సిపిఐ శ్రేణులు పని చేయాలని సూచించారు. గ్రామాల వారీగా కమిటీలు ఏర్పాటు చేసి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. పరిష్కారం కాని యెడల ప్రజలను చైతన్యపరచి ఉద్యమాలు నిర్వహించాల్సిన బాధ్యత కమ్యూనిస్టు నాయకత్వంపై ఉందన్నారు. ప్రజా సమస్యలపై మిలిటెంట్ ఉద్యమాలు చేయకపోతే ప్రజలు గుర్తించరని, సమకాలీన రాజకీయ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ముందుకు సాగాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ చిగురుమామిడి మండలంలో సిపిఐ బలంగా ఉన్నందున గతంలో ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలు గెలుచుకుని చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక ఎంపీటీసీ స్థానాలు గెలుచుకుని జెడ్పీటీసీ స్థానాన్ని కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, జిల్లా మరియు మండల నాయకులు, గ్రామ శాఖ కార్యదర్శులు పాల్గొన్నారు.

# భక్తుల హర్షధ్వానాల మధ్య శివపార్వతుల ఊరేగింపు

## ఆశీస్సులు పొందేందుకు తరలివచ్చిన భక్తులు



**ఎండపల్లి, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):** ఎండపల్లి మండలం పడకల్ గ్రామంలో శివపార్వతుల ఊరేగింపు ఘనంగా ప్రారంభమైంది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం వైభవంగా శివపార్వతుల కళ్యాణం జరిగిన విష యం విదితమే కాగా సోమవారం ప్రారంభమైన శివపార్వతుల ఊరేగింపు వేడుకలో గ్రామం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. ప్రత్యేకంగా అలంకరించిన శివపార్వతుల దర్శనానికి భక్తులు భారీగా తరలివచ్చారు. శివనామస్మరణల మధ్య ఊరేగింపు ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది. ఊరేగింపు సందర్భంగా భక్తులు స్వామివారి దర్శనం కోసం భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. శివపార్వతుల ప్రతిమలను,పుష్పాలతో అందంగా అలంకరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆలయ కమిటీ చైర్మన్ అరిగెల కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన భక్తి కార్యక్రమాలు వేడుకకు మరింత శోభను చేకూర్చాయి. గ్రామ సర్పంచ్ బెద్దల ప్రవీణ్ గ్రామ పెద్దలు, యువత,మహిళలు సమానంగా పాల్గొని ఆధ్యాత్మిక ఐక్యతను చాటిచెప్పారు. భక్తుల హర్షధ్వానాల మధ్య ఊరేగింపు ముందుకు సాగింది. డీజే చప్పుళ్ళ మధ్య భక్తుల కోలాట నృత్యంతో స్వామివారిని ఘనంగా హనుమాన్ ఆలయ ప్రాంగణానికి తీసుకువెళ్లే ఏర్పాట్లు చేశారు. భక్తులు స్వామివారి ఆశీస్సులు పొందేందుకు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. అనంతరం హనుమాన్ ఆలయం వద్ద భక్తులకు ప్రజలకు, అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు,

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో అభివృద్ధి

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో చొప్పదండి మున్సిపాలిటీని, నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా ఉండేటట్లు అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన వడ్లూరి సరిత- శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమాండ్ల మానస-గంగయ్య గౌడ్‌లను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల చొప్పదండికి సీఎం రేవంత్ రెడ్డి వచ్చినప్పుడు పట్టణ సమస్యలు, నియోజకవర్గ సమస్యలపై వినతి పత్రం సమర్పించానని తెలిపారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని, ఆయన సహకారంతో చొప్పదండిని ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా రూపుదిద్దుతామని అన్నారు. నియోజకవర్గ సమస్యలపై కూడా స్పందించిన సీఎం తగినన్ని నిధులు మంజూరుకు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. అందరి సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామన్నారు. నూతన మున్సిపల్ చైర్పర్సన్ గా ఎన్నికైన వడ్లూరిస్ సరిత శ్రీనివాస్ మాట్లాడుతూ మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని చెప్పారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. అంతకుముందు నూతన కౌన్సిలర్లు అందరూ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ నాయకులు పురం రాజేశం, మాజీ ఎంపీపీలు భూమారెడ్డి, కృష్ణహరి, మాజీ ఎంపీటీసీ ముద్దం మల్లేశం గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నిజానపురం చందు, కాంగ్రెస్ నాయకులు సుధాకర్ గౌడ్, మావురం రాములు, గుర్రం రమేష్ గౌడ్, మహేషుని మల్లేశం, చందు, కళ్యాణపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ మున్సిపల్ చైర్మన్‌గా పుల్కం రాజు

### వైస్ చైర్మన్‌గా నరాల శేఖర్





**వేములవాడ, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):** వేములవాడ మున్సిపల్ చైర్మన్‌గా పుల్కం రాజు, వైస్ చైర్మన్‌గా నరాల శేఖర్ ఎన్నికయ్యారు. ఎన్నిక అనంతరం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నూతన పాలకవర్గ సభ్యులతో కలిసి శ్రీ రాజరాజేశ్వర దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**అంచెలంచెలుగా ఎదిగిన పుల్కం రాజు**

వేములవాడ పట్టణానికి చెందిన పుల్కం రాజు గత 20 సంవత్సరాలుగా చురుకైన రాజకీయ నాయకుడిగా గుర్తింపు పొందారు. విద్యావంతుడైన ఆయన తొలుత టీఆర్ఎస్ (ప్రస్తుత బీఆర్ఎస్) పార్టీలో కార్యకర్తగా చేరి, అంచెలంచెలుగా ఎదిగి పట్టణ శాఖ అధ్యక్షుడిగా రెండు సార్లు బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన సతీమణి శ్రీలతను కౌన్సిలర్గా గెలిపించడంతో పాటు, టీఆర్ఎస్ ప్రభుత్వంలో రెండు సార్లు కో-ఆప్షన్ సభ్యుడిగా అవకాశాలు పొందారు. ప్రతి ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేశారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరిన పుల్కం రాజు, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గెలుపుకోసం అనుభవంతో అహర్నిశలు శ్రమించారు. ఆయన కృషిని గుర్తించిన కాంగ్రెస్ అధిష్టానం మున్సిపల్ చైర్మన్ పదవిని అప్పగించింది.

**ప్రజల ఆశీస్సులతో విజయం**

చైర్మన్‌గా ఎన్నికైన అనంతరం పుల్కం రాజు మాట్లాడుతూ,"మొన్నటి ఎన్నికల్లో గత ప్రభుత్వం చేయని పనులను రెండు సంవత్సరాల్లో పూర్తి చేశామని ప్రజలకు వివరించి ఓటు కోరాం. మా అభివృద్ధి పనులను చూసి ప్రజలు మాకు పట్టం కట్టారు" అని తెలిపారు. వేములవాడ గత ప్రభుత్వంలో వెనక్కి నెట్టివేయబడిందని, ప్రస్తుతం చేపడుతున్న అభివృద్ధి పనులకు ఇది ప్రజలు ఇచ్చిన పాస్ మార్కులని అన్నారు. ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కట్టుబడి ఉన్నామని పుల్కం రాజు స్పష్టం చేశారు. మున్సిపల్ పాలకవర్గం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతుందని తెలిపారు.

## గుడికోటలో రథోత్సవం



**రాయికల్, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):** మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఆఖరి ఘట్టమైన శివపార్వతుల రథోత్సవం కనుల పండుగ సాగింది. ఆదివారం ఆలయ కమిటీ మరియు ప్రధాన అర్చకులు మంగోలి సతీష్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు మునుగోటి రమేష్ శర్మ శివపార్వతుల కళ్యాణం, అభిషేకం మరియు స్వామివారికి బిల్వార్చన తో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులచే సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం రోజున స్వామి వారి దర్శనం,రథోత్సవం డప్పు చప్పుల్లు మరియు మంగళవారం వాయిధ్యాలు మధ్యన కన్నుల పండుగ సాగింది. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మచ్చ శ్రీధర్, ప్రధాన కార్యదర్శి మంతెన మహేందర్, కోశాధికారి సాంబారు శ్రీనివాస్ లతోపాటు ఆలయ కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జన్మదినం సందర్భంగా ఆలయంలో బోరు మరమ్మతులు



**రాయికల్, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):** రాయికల్ కు చెందిన జంగం రూపేష్ జన్మదినం సందర్భంగా జంగం నరేష్‌లహరి దంపతులు సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శివాలయం సమీపంలోని బద్ది పోచమ్మ ఆలయంలో పాడైన బోరును మరమ్మతులు చేయించి తిరిగి ప్రారంభించారు. ఆలయానికి వచ్చే భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు భక్తులు జంగం నరేష్‌లహరి దంపతులను అభినందించారు. ఈ సందర్భంగా మన శివాలయం నిర్వాహకులు ఎనుగందుల రమేష్ మాట్లాడుతూ జన్మదినాన్ని సేవా కార్యక్రమంగా నిర్వహించడం ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సింగని సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు ప్రారంభం




**కొడిమ్యాల, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):** మండలంలోని నాచుపల్లి గ్రామంలో జేఎన్టీయూ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో వారం రోజుల స్పెషల్ క్యాంపు ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో కాలేజి బృందం పర్యటించారు. మొదటి రోజు కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. కె. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించారు. డిజిటల్ మోసాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ బొడ్డెల్లి నాగమణి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రవీణ్ కుమార్,ఉప సర్పంచ్ మమత, బొడ్డెల్లి భరత్,వార్డు సభ్యులు,ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# కర్ల రాజేష్ కేసుపై ఎస్సీ కమిషన్ సుమోటో విచారణ

**బాధ్యులపై కఠిన చర్యలు తప్పవు**
**జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్**



ఎన్టిపిసి, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి ):

దళితుల రక్షణకు జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తుందని కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ తెలిపారు. కోదాడలో పోలీసు కస్టడీలో మృతి చెందిన కర్ల రాజేష్ కుటుంబాన్ని సోమవారం పరామర్శించి ఘటనపై వివరాలు సేకరించారు. రాజేష్ తల్లి లలితమ్మతో మాట్లాడి మృతికి గల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కోదాడ ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, పత్రికా కథనాల ఆధారంగా కమిషన్ సుమోటోగా కేసు నమోదు చేసిందన్నారు. కమిషన్ జోక్యం తర్వాతే ఎఫ్ఐఆర్ నమోదు చేశారని, ఇప్పటి వరకు చార్జిషీట్ దాఖలు చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులైన సీఐపై చర్యలు తీసుకోవాలని, ఎస్సైపై వెంటనే చర్యలు ప్రారంభించాలని అడిషనల్ డీజీ, జిల్లా ఎస్పీకి ఆదేశించినట్లు చెప్పారు. పది రోజుల్లో రీ పోస్టుమార్టం నిర్వహించి నివేదిక సమర్పించాలని సూచించారు. 1989 ఎస్సీ, ఎస్టీ చట్టంలోని సెక్షన్4 ప్రకారం కమిషన్ ఆదేశాలకు స్పందించకపోతే నిర్లక్ష్యంగా పరిగణించి సస్పెన్షన్‌తో పాటు ఆరు నెలల జైలు శిక్ష విధించబడుతుందని హెచ్చరించారు. ఇదిలా ఉండగా రాజేష్ తల్లికి ప్రభుత్వ పెన్షన్ మంజూరు చేశారు. మూడు రోజుల్లో ఉద్యోగం కల్పన, డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు లేదా స్థలంలో గృహ నిర్మాణం, వ్యవసాయ భూమి కేటాయింపుపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీజీ డి.ఎస్. చౌహాన్, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ నరసింహ, ఆర్డీవో సూర్యనారాయణ, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి దయానందరాణి తదితరులు పాల్గొన్నారు.

## 31వ వార్డులో పట్టుదల విజయం

**ప్రమాణస్వీకారం చేసిన ఏలుగూరి శ్వేతకిరణ్**



కోరుట్ల , ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):

కోరుట్ల పట్టణ రాజకీయాల్లో 31వ వార్డు చరిత్రలో ఒక ప్రత్యేక ఘట్టం చోటుచేసుకుంది. రెండు సార్లు ఓటమిని ఎదుర్కొన్నప్పటికీ వెనకడుగు వేయకుండా మూడవసారి ప్రజల తీర్పుతో ఘన విజయం సాధించిన వెలుగూరి శ్వేతకిరణ్ కౌన్సిలర్‌గా ప్రమాణస్వీకారం చేశారు.ప్రజల మధ్యే ఉంటూ, వార్డు సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన శ్వేతకిరణ్ పట్టుదల, సహనం చివరకు విజయంలోకి మారింది. గత రెండు ఎన్నికల్లో పరాజయం ఎదురైనా నిరాశ చెందకుండా ప్రజల నమ్మకాన్ని తిరిగి సంపాదించుకోవడంలో ఆయన విజయవంతమయ్యారు. 31వ వార్డు ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పు ఆయనపై ఉన్న విశ్వాసానికి నిదర్శనంగా నిలిచింది. ప్రమాణస్వీకార కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## రాయికల్ మున్సిపల్ పీఠం పై ఎగిరిన గులాబీ జెండా



రాయికల్, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):

రాయికల్ మున్సిపల్ పీఠం కైవసం చేసుకున్న బిఆర్ఎస్ మున్సిపల్ చైర్మన్ గా కట్కం రవి వైస్ చైర్మన్‌గా తురుగ సౌజన్య శ్రీధర్ రెడ్డి మరియు ఎలిగెటి లతికా అనిల్ మరియు పాలక వర్గ సభ్యులు ఎన్నికైనా సందర్భంగా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ, జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ వారికి శాలువ కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మండలంలో మళ్ళీ దొంగల భయం



గొల్లపెల్లి , ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):



గొల్లపల్లి మండలం గుంజపడుగు గ్రామంలో గుర్తుతెలియని దొంగలు ఇంట్లోని బంగారం దొంగలించారు. గుంజపడుగు గ్రామానికి చెందిన చుక్క మమత సోమవారం రోజున 16.02.2026 న ఉదయం అందాద 10 గంటలకు పెంబట్ల దుబ్బ రాజేశ్వర స్వామి దేవాలయంకు వెళ్లగా ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి బయట ప్యాంట్ జేబులో ఉన్న తాళం చెవిని తీసుకొని ఇంటి తలుపులు తెరిచి ఇంట్లో ఉన్న స్క్రూ డ్రైవర్ సహాయంతో బీరువా తలుపులు తెరిచి అందులో గల 4-5% తులాల బంగారాన్ని దొంగలించారు ఫిర్యాది చుక్క మమత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన గొల్లపల్లి ఎస్ఐ ఎం. కృష్ణ సాగర్ రెడ్డి.

## నూతన ఎం.పీ.ఓ ను సన్మానించిన సర్పంచ్

రామగిరి, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి) :

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం రామగిరి ఎం.పీ.ఓ మోతే సమ్మిరెడ్డిని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు సన్మానించారు. ఈయన సుల్తానాబాద్ నుండి డిప్యూటేషన్ పై రామగిరి మండలానికి బదిలీపై వచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ గంగుల సంతోష్, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్, గుండ రాదయ్య, కండే సంజీవ్, బూతు్కారీ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు



## కేటీ రామారావు సేన రాష్ట్ర కార్యదర్శిగా నా రెడ్డి రామకృష్ణారెడ్డి

ముస్తాబాద్, ఫిబ్రవరి 16 ( ప్రజాజ్యోతి ):






ఇల్లంతకుంట మండలానికి చెందిన నా రెడ్డి రామకృష్ణారెడ్డిని కేటీ రామారావు సేన రాష్ట్ర కార్యదర్శిగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సేనను బలపరచే కార్యక్రమంలో భాగంగా ఈ నియామకం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రజలను విస్మరిస్తున్న తీరును పూర్తిగా ప్రశ్నిస్తామని అన్నారు. అలాగే కేసీఆర్ పాలన తెలంగాణకు శ్రీరామరక్షలా నిలిచిందని, మళ్లీ తెలంగాణకు ముఖ్యమంత్రిగా కేసీఆర్ అయ్యే వరకు సేన విశ్రాంతి తీసుకోదని స్పష్టం చేశారు. నూతన బాధ్యతలు స్వీకరించిన నా రెడ్డి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన మెంగని మనోహర్ కి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సేనను మరింత బలపరచేందుకు కృషి చేస్తానని ఆయన వెల్లడించారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు

రామగుండం, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి ):



రామగుండం అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గాంలో సద్గురు శ్రీ సంపత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు సర్పంచ్ ఆంగోత్ రవి నాయక్ జరపడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి పోలీస్ అధికారి డిసిపి రామ్ రెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి మాట్లాడుతూ హిందు ధర్మానికి, బంజారా సమాజ అభివృద్ధి కోసం జన్మించిన మహానుభావుడు, బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ అని ఆయన చిత్రపటానికి పూల మాలలు పెట్టి నివాళులు అర్పించారు. సేవాలాల్ మహారాజ్ అడుగుజాడల్లో నడుస్తూ భక్తిని ప్రదర్శించారు. అలాగే సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గిరిజనుల ఆరాధ్య దైవమే కాక, వారి సంక్షేమం, అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు. బంజారా సమాజానికి ఆయన చేసిన సేవ దేవునితో సమానం. ఆయన జీవితాన్ని సమాజానికి అంకితం చేసిన మహనీయుడు అని తెలిపారు. అనంతరం అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్ మాట్లాడుతూ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను మనందరం ఆదర్శంగా తీసుకోవడం, ఆయన బోధనలను మన జీవితంలో అనుసరించడం ప్రతి ఒక్కరి బాధ్యత. ఆయ న చూపిన మార్గాన్ని మనం పాటిస్తే సమాజం అభివృద్ధి చెందుతుంది అని తెలిపారు. అనంతరం మహిళలు వారి సాంప్రదాయాలకు అనుగుణంగా పాటలు పాడుతూ నృత్య ప్రదర్శన చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆంగోత్ రవి నాయక్, పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి, అంతర్గాం తహసీల్దార్ తూము రవీందర్ పటేల్, ఎంపీడీవో గాంభీరావుపేట తిరుపతి, ఎంపీ ఓ బైరి వేణు మాధవ్, గిద్ద వార్ సడెంక శ్రీమాన్, బామ్లా నాయక్ తండ సర్పంచ్ బాదావత్ అంజి నాయక్,ఆంగోత్ సూరి నాయక్, తౌరియా నాయక్, శ్రీనివాస్, లాల్ నాయక్, మోతిలాల్ నాయక్,భూక్యా శంకర్ నాయక్, ఇస్లావత్ రాజు నాయక్, అంతర్గం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోయ వెంకటస్వామి, సురేష్ నాయక్ , వినోద్ నాయక్ , రాజేష్ నాయక్ , శంకర్ నాయక్ , కార్తీక్ నాయక్ , నరేష్ నాయక్ , పవన్ నాయక్ , అనిల్ నాయక్, వాగు నాయక్ , రమేష్ నాయక్,టీటీఎస్ అంతర్గాం, బ్రాహ్మణపల్లి లంబాడీ తండా బంజారా యూత్ పాల్గొన్నారు.

# వలసవాదుల కింద పనిచేయలేం ?



- ఇంకా ఎంతకాలం ఈ వేధింపులు
- జగిత్యాల కాంగ్రెస్ పై ఎమ్మెల్యే కు పవర్ ఆఫ్ అటార్నీ రాసిచ్చారా
- మాజీ మంత్రి జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**జగిత్యాల ప్రతినిధి , ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):** వలసవాదుల కింద పనిచేయలేమని, ఇంకెంత కాలం ఈ వేధింపులకు గురిచేస్తారని, జీవన్ రెడ్డిని ఒంటరిని చేయడమే ఎమ్మెల్యే లక్ష్యమని, అవమానాలు పడుతూ కాంగ్రెస్లో పని చేయాలా అంటూ సీనియర్ నేత మాజీ మంత్రి జీవన్ రెడ్డి సంచలన వాక్యాలు చేశారు. ఈ రోజు జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్కు సంబంధం లేని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ జోక్యంతో మున్సిపల్ ఎన్నికల్లో కార్యకర్తలు తమ హక్కులు కోల్పోయారని, విధిలేని పరిస్థితిలో స్వతంత్రులుగా బరిలో నిలిచారని, ఎమ్మెల్యే ప్రతిపాదించిన అభ్యర్థులకు వ్యతిరేకంగా పోటీ చేసి స్వతంత్రులు 9 మంది గెలిచారని, పార్టీ కోసం పనిచేసిన వారికి పదవి ఇవ్వాలని, అవకాశ వాదులకు అవకాశం ఇవ్వవద్దని, ఏవిధమైన బేరసారాలకు పాల్పడకూడదని పేర్కొన్నా పార్టీకి కట్టుబడి ఉన్నామని స్పష్టంగా పేర్కొన్నా ప్పటికీ అయిన ఎమ్మెల్యే మరో నలు గురు ను క్యాంపుకు తరలించారు, ప్రభుత్వం మారినా.. గెలిసిన ఓడినా పార్టీ కోసం పని చేసిన వారికి పదవి ఇవ్వాలని కోరినా,ఛైర్పర్సన్ పదవి కోసం మాత్రమే ప్రతిపాదన చేసిన,పార్టీని నమ్ముకున్న వారికి కాకుండా వలస వాదులకు ఛైర్పర్సన్ పదవి ఇవ్వ డం ఏవిధంగా జీర్ణించుకోవాలి..అని ప్రశ్నించారు. బీ ఫామ్ ఇవ్వడమే సరికాదు అంటే ఛైర్పర్సన్ పదవికట్ట బెట్టడం కార్యకర్తలను తీవ్ర మనోవేదనకు గురి చేస్తోంది అని అన్నారు. ఎమ్మెల్యే సారధ్యంలో కొన సాగెట్టు ఉంటేనీ పార్టీ లో ఉండండి అనే విధంగా ఉందిఅని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మనోభావాలు గౌరవించాలి, జగిత్యాలలో సంజయ్కు పవర్ ఆఫ్ అట్టర్నీ రాసిచ్చి న్నారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల హక్కుల కాపాడకుండా,మనో వేదన అనుభవిస్తూ ఎంతకాలం కొనసాగుతా అని, బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే ఆధిపత్యంలో కాంగ్రెస్ పార్టీ లోఇంకాకొనసాగాలన అవేదన వ్యక్తం చేశారు. వలసవాదులను మా నెత్తిమీద రుద్దడం ఏమిటి? మా ఆత్మ గౌరవం ఏమి కావాలి జగిత్యాలలో కాంగ్రెసు జెండా ఎగురవే శామని సంబురప డట మా, మమల్ని ఎందుకు గోస పోసుకుంటున్నావ్.. అభివృద్ధి కోసం ప్రభుత్వంతో కలిసి చేయడంతప్పు కాదు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అనిచెప్పుకుంటూ కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారాల్లో ఎందుకు జోక్యం చేసుకుంటున్నావు అని సంజయ్ కుమార్ ను ప్రశ్నించారు,ఒక రాజకీయ పార్టీ నుండి ఎంపికై, ఇంకో రాజకీయ పార్టీ లో జోక్యం చేసుకోవడం, అంటకగటం ఏమిటి,జగిత్యాల రాజకీయాలతో రాజ్యంగంలో 10 షెడ్యూల్లో మరో ఆర్టికల్ చేర్చాల్సిన అవసరం ఉన్నట్టు ఉంది అని ఎద్దేవా చేశారు,ఈ అవమా నాలు ఎంతకాలం భరించాలి ఈ వేధింపులు ఇప్పటితో ముగిసేవి కావు.. ఏమైనా ఎమ్మెల్యే ఉన్నంత కాలం ఉంటాయి,ఇంత ఆత్మ క్షోభ అనుభ విస్తూ, కొనసాగటం ఎలా అని ఊహించు కోలేకపోతున్న, జీవన్ రెడ్డిని ఒంటరిని చేయడమే ఎమ్మెల్యే లక్ష్యంగా కనపడుతుంది,కాంగ్రెస్ కు ఓటు వేస్తామని చెప్పినమా వాళ్ళని తీసుకెళ్ళడం ఏమిటి, టికెట్ రాని కోసం కొట్లాడి గెలిపించిన,అభ్యర్థులను బెదిరించితీసుకెల్లినా వారి మనసు జీవన్ రెడ్డి తో ఉంటదని అన్నారు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కాళ్ళల్ల కట్టే అడ్డం పెట్టీ మా హక్కులు కొల్లగొడుతున్నావ్.. జగిత్యాల అభివృద్ధినీ అడ్డుకుంటున్నావు అని ఎమ్మెల్యే సంజయ్ను విమర్శించారు.

## రాచర్ల తిమ్మాపూర్లో వైభవంగా శివ కళ్యాణం

**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ గ్రామంలో సోమవారం ఉదయం 10:30 కు శ్రీ రామాంజనేయ దేవాలయంలో శివపార్వతుల కళ్యాణం వైభవంగా నిర్వహించ పురోహితులు ఆంజనేయ ,శ్రీనివాస్ శర్మ ఆలయ కమిటీ అధ్యక్షుడు చెట్కూరి దినేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఎదుర్కోల్ లో కార్యక్రమం ఊరేగింపు నిర్వహించి అనంతరం పెళ్లి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 500 మంది గ్రామ-స్తులు భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం శివపార్వతులను పల్లకిలో ఊరేగించారు ఈ కార్యక్రమాన్ని దేవాలయ ఆలయ కమిటీ



గ్రామపంచాయతీ పాలకవర్గం భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

## వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం




**కొడిమ్యాల, ఫిబ్రవరి 16,(ప్రజాజ్యోతి):** మండలంలోని నూతనంగా ఎన్నికైన అన్ని గ్రామ పంచాయతీల వార్డు సభ్యులకు మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ స్వరూప తెలిపారు. జిల్లా కలెక్టర్, పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు మొత్తం 216 వార్డు సభ్యులకు రెండు విడతలుగా శిక్షణ నిర్వహించడం జరుగు తుందని,ఈ నెల 17 నుంచి 21 వరకు మొదటి విడతగా 110 మందికి,ఈ నెల 23 నుంచి 27 వరకు రెండో విడతగా 106 మందికి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వార్డు సభ్యులు ఆధార్ కార్డు,ఆధార్కు లింక్ అయిన ఫోన్ నంబర్ వెంట తీసుకురావాలని ఎంపీడీఓ సూచించారు.

## విద్యార్థులకు వీడ్కోలు

### పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం



**ధర్మారం, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి ):** మండల కేంద్రంలోని ఆదర్శ మోడల్ పాఠశాల కళాశాలలో వీడ్కోలు వార్షికోత్సవం ఘనంగా స్థానిక ఆదర్శ మోడల్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సందర్భంగా వార్షికోత్సవ వేడుకలు ఉత్సాహభరితంగా నిర్వహించారు. 2026 పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పాఠశాల నిర్వహణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల సంస్కృతిక, నృత్య ప్రదర్శనలతో అందరినీ అలరించారు. అనంతరం ఈ వార్షిక సంవత్సరంలో నిర్వహించిన సంస్కృతిక, విద్యా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేసినట్లు ప్రిన్సిపల్ ఈరవేణి రాజ్ కుమార్ తెలిపారు. అలాగే జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణించిన విద్యార్థులకు ధ్యాగేటి ప్రవీణ్ యాదవ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ధ్యాగేటి ఉదయ్ బహుమతులు అందజేశారు. విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.



## వెంకటేశ్వర స్వామి ఆలయానికి 25 వేల విరాళం

### ముప్పవరం ఆనందరావు



**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండలంలోని బొప్పాపూర్ గ్రామానికి చెందిన ముప్పవరం ఆ ఆనందరావు తన తండ్రి పేరు మీద వెంకటేశ్వర స్వామి దేవాలయానికి నిర్మాణానికి తన వంతు సహాయం గా 25 వేల రూపాయలను గ్రామపంచాయతీ పాలకవర్గానికి అందించారు. ఎన్నారై అయినా ఆనందరావు కుటుంబ సభ్యులతో గ్రామానికి వచ్చి విరాళాన్ని అందజేశారు.

## సునీల్ రావు క్యాంపు కార్యాలయంలో విజయోత్సవ సంబరాలు



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి ):** కరీంనగర్ నగర పాలక సంస్థలో అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన ఐదు పర్యాయాల విజేత యాదగిరి సునీల్ రావు డిప్యూటీ మేయర్గా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నగరంలో ఆనందోత్సాహ వాతావరణం నెలకొంది. డిప్యూటీ మేయర్గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సోమవారం 42వ డివిజన్ క్యాంపు కార్యాలయం వద్ద ఘనంగా విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న యాదగిరి సునీల్ రావు కి స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డివిజన్ పెద్దలు, మహిళలు, స్థానిక ప్రజలు, బీజేపీ నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై అభినందనలు తెలిపారు. పూలమాలలు, శుభాకాంక్షల నినాదాలతో కార్యక్రమ ప్రాంగణం మార్మోగింది. డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులతోనే ఈ విజయం సాధ్యమైందని, డివిజన్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండి పారదర్శక పాలన అందిస్తానని తెలిపారు.

## నర్సరీ ని సందర్శించిన సర్పంచ్ బియ్యని శివ కుమార్



**ముత్తారం, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి ):** మండలంలోని మైదంబండ గ్రామ సర్పంచ్ బియ్యాని శివకుమార్ గ్రామంలోని నర్సరీని సందర్శించి మొక్కల పెంపకం ను పరిశీలించారు నర్సరీలో పెరుగుతున్న మొక్కలకు నీటి సరఫరాను సరైన రీతిలో నీరు అందించాలని తెలిపారు. నర్సరీ నిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యం వహించకుండా ప్రతి మొక్కను జాగ్రత్తగా కాపాడాలని సూచించారు. పల్లె ప్రగతిలో భాగంగా గ్రామాన్ని పచ్చదనంతో నింపడమే లక్ష్యమని, దీని కోసం గ్రామస్థులందరూ సహకరించాలని కోరారు.

# అంగరంగ వైభవంగా రథోత్సవం





**బుగ్గారం, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):** బుగ్గారం మండల కేంద్రంలోని శ్రీ సాంబ శివుని ఆలయంలో జరుగుతున్న వార్షిక మహోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా కొనసాగుతున్నాయి. రథోత్సవం సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. మండలం పరిసర గ్రామాల నుంచే కాకుండా సమీప పట్టణాల నుంచి సైతం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. రంగురంగుల పూలతో సుందరంగా అలంకరించిన రథంలో స్వామి వారిని వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ ఆలయ చుట్టు లాగారు. రథం ముందుగా భజన బృందాలు భక్తి గీతాలు ఆలపించగా, మహిళలు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ రథోత్సవంలో స్థానిక మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమారు తో పాటుగా మాజీ జడ్పీటీసీ భాదినేని రాజేందేర్, గ్రామ సర్పంచ్ నక్క రాజవ్వ రాజయ్య, ఉప సర్పంచ్ జంగ లావణ్య శ్రీనివాస్ పాల్గొని ప్రతేక పూజలు నిర్వహిం చారు. యువకులు ఉత్సాహంగా రథాన్ని లాగు తూ తమ భక్తిని చాటుకున్నారు. చిన్నారులు శివా తాండవం ఆటలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. భక్తుల సౌకర్యార్థం తాగునీరు, అన్నప్రసాదం, పార్కింగ్ వంటి సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ తెలిపారు. స్వచ్ఛత కోసం ప్రత్యేక బృందాలను నియమించి పరిశుభ్రత చర్యలు చేపట్టారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం స్థానిక పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసు కోకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మహోత్సవాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని జాతరను విజయవంతం చేశారు. భక్తుల 'హర హర మహాదేవ' నినాదాల తో ఆలయ పరిసరాలు మార్మోగాయి. మహోత్సవాల ముగింపు సందర్భంగా మహా మంగళహారతి, ప్రత్యేక అభిషేకాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మసర్తి రాజిరెడ్డి, గురు స్వాములు కట్కూరి ఆంజనేయులు, కొత్తపెల్లి గంగాధర్, పొలంపెల్లి మల్లేశం, అది రమేష్, గోశాల నిర్వహకులు ఆగస్థ మహారాజ్, ఆలయ పూజారులు సాత్పడి రంగయ్య, పెరంబుదురు రామకృష్ణ, నాగునూరి నర్సాగౌడ్,శివ దీక్ష స్వాములు, పోచమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పాలక వర్గం, హమాలీ సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కార్పొరేషన్‌లో అవినీతి నివారణకు విజిలెన్స్ సెల్

**చిన్న అక్రమం జరిగినా చర్యలు**

**వెలిచాల రాజేందర్ రావు**




**కరీంనగర్‌టౌన్, ఫిబ్రవరి 16(ప్రజాజ్యోతి ):** నగర పాలక సంస్థలో అవినీతి, అక్రమాలను అరికట్టేందుకు ప్రత్యేక విజిలెన్స్ సెల్ ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు తెలిపారు. సోమవారం డీసీసీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రతి డివిజన్‌లో అభివృద్ధి పనులు, బిల్డింగ్ పర్మిషన్లు, చెల్లింపులపై నిఘా పెడతామని చెప్పారు. చిన్న అవినీతి జరిగినా విడిచిపెట్టబోమని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో కరీంనగర్ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు తెస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల పక్షాన నిలిచి పారదర్శక పాలన కోసం పోరాడుతామని స్పష్టం చేశారు.

# అటుకెక్కిన రాజీవ్ యువ వికాస్ పథకం

**ఎదురుచూస్తున్న దరఖాస్తు దారులు. ఏడాది గడుస్తున్న ఊసేత్తని ప్రభుత్వం.**



**కార్వ శ్రీరాంపూర్, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):** చదువుకొని ఉన్న నిరుద్యోగ. యువతి. యువకుల అభివృద్ధి కొరకు ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం ప్రవేశపెట్టి ఏడాది గడుస్తున్న. ప్రభుత్వం పథకం కోసం ఊసక పోవడంతో మండల పరిషత్ కార్యాలయంలో. దరఖాస్తు లు అటు కెక్కాయి. మండలంలో 24 గ్రా మాల నుండి .సుమారు 2 వేల 4 వందల 74 మంది నిరుద్యోగ యువతీ యువకులు పథకం కోసం దరఖాస్తులు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకొనుటకు కులము, నివాసము, ఆదాయం తదితర సర్టిఫికెట్ల కొరకు వేలాది రూపాయలు ఖర్చుపెట్టి వారాల తరబడి కార్యాలయాల చుట్టూ తిరిగి కోటి ఆశలతో దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకొని ఏడాది గడుస్తున్న ప్రభుత్వం ఈ పథకం గురించి ఊసే ఎత్తడం లేద నీ దరఖాస్తుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పథకం ఆరాంబలో బ్యాంకుల్లో సివిల్ స్కోర్ ఉన్న వారికే రుణం మంజూరు చేయాలని. నిబంధనను ప్రభుత్వం మొదట ప్రవేశపెట్టింది దీనితో యువతి యువకుల నుండి తీవ్ర వ్యతిరేకత రావడంతో సివిల్ స్కోర్ అనే నిబంధనను. ప్రభుత్వం తొలగించింది. దీనితో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారు లో ఆశలు చిగురించాయి. అయినప్పటికీ .ప్రభుత్వం పథకం గురించి ఊసే ఎత్తకపోవడంతో .తీవ్రంగా విమర్శిస్తున్నారు. పథకాన్ని ఏర్పాటు చేసి. అమలురుపరచనిది ఆ పథకాన్ని ఎందుకు ప్రవేశ పెట్టినట్టు అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వానికి నిరుద్యోగ యువతీ యువకుల పట్ల ఏమాత్రం సిద్ధ శుద్ధి ఉన్న. వెంటనే నిధులు మంజూరు. చేసి రబ్ధిదారులను. ఎంపిక చేయాలని దరఖాస్తుదారులు కోరుతున్నారు.

# నిరుపేద కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం



**గంభీరావుపేట, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి ):** గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ గ్రామంలో,తాటికొండ హరిప్రసాద్ కుటుంబానికి మన ఊరు మన బలగం సభ్యులు వడ్ల కమ్మరి వాళ్ళు కుటుంబానికి 35 వేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేశారు. బంక రాజవ్వ మృతిచెందగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కమ్మరి గంగ సాయవ్వ రాజారం, గ్రామస్తులు ఫౌండేషన్ సభ్యులను అభినం దించారు.

# జమ్మికుంటలో ఉత్కంఠకు తెర స్వతంత్రుడే చైర్మన్!

**మొలుగు ప్రశాంత్ కుమార్ ఏకగ్రీవం**

**బీఆర్ఎస్, కాంగ్రెస్ మద్దతుతో చైర్మన్ కుర్చీ అధిరోహణ**

**వైస్ చైర్మన్‌గా 19వ వార్డు జావిద్ ఎన్నిక**

**ఆలస్యంగా వచ్చిన కౌన్సిలర్‌ను అనుమతించని అధికారులు**



**జమ్మికుంట, ఫిబ్రవరి16 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ఎన్నిక అత్యంత ఉత్కంఠభరితంగా సాగి చివరికి స్వతంత్ర అభ్యర్థి ములుగు ప్రశాంత్ కుమార్ ఏకగ్రీవంగా చైర్మన్‌గా ఎన్నికయ్యారు. సోమవారం మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తో కలిసి ప్రత్యేక బస్సులో బిఆర్ఎస్ కౌన్సిలర్లు 15 హాజరయ్యారు. కాంగ్రెస్ కౌన్సిలర్లు 10 మంది, హాజరు అయ్యారు. ఎన్నికల అధికారులు హాజరైన కౌన్సిలర్ల తో ప్రమాణ స్వీకారం నిర్వహించారు. అనంతరం చైర్మన్ ఎన్నికకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి కౌన్సిలర్ల మద్దతు సేకరించారు. దీనిలో సమావేశానికి హాజరైన కాంగ్రెస్ కౌన్సిలర్లు అందరూ స్వతంత్ర అభ్యర్థి నుండి కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకుని నేడు టిఆర్ఎస్ లో చేరడంపై మండిపడ్డారు.. అయితే కాంగ్రెస్ నేతలు కండువా తీస్తేనే మద్దతిస్తామని షరతు విధించడంతో, ఆయన స్వతంత్ర అభ్యర్థిగానే సమావేశంలో హాజరయ్యారు.. కాంగ్రెస్ కౌన్సిలర్లు అందరూ ఏకగ్రీవంగా మొలుగు ప్రశాంత్ కుమార్ ని బలపరిచి ఎన్నుకున్నారు. టిఆర్ఎస్ నుండి హాజరైన 12 మంది కౌన్సిలర్లు, స్వతంత్ర అభ్యర్థులు సైతం స్వతంత్ర అభ్యర్థి కె మద్దతు తెలిపారు.. దింతో భారీ మద్దతుతో మొలుగు ప్రశాంత్ కుమార్ (దీలిప్) ఏకగ్రీవంగా చైర్మన్ అయ్యారు.

**వైస్ చైర్మన్‌గా 19వ వార్డు జావిద్ ఎన్నిక :**


జమ్మికుంట మున్సిపల్ 19 వ వార్డు లో గెలిచిన జావేద్ ని కౌన్సిలర్ల మద్దతుతో వైస్ చైర్మన్ గా ఎన్నుకున్నారు అనంతరం ప్రమాణ స్వీకారం చేసిన జావేద్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన 19వ వార్డు ఓటర్లకి ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో సీట్ ఇచ్చి వైస్ చైర్మన్గా చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో టిఆర్ఎస్ పార్టీతో మమేకమై జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధి కోసం పాటుపడతానని తెలిపారు.

**ఆలస్యంగా వచ్చిన కౌన్సిలర్‌ను అనుమతించని అధికారులు**

జమ్మికుంట మున్సిపాలిటీ 17వ వార్డులో గెలిచిన బత్తిని లక్ష్మయ్య సమావేశ సమయానికి సకాలంలో రాకపోవడంతో ఆలస్యంగా వచ్చిన లక్ష్మయ్యని అధికారులు అనుమతించలేదు దీంతో వెనిదిరిగిన లక్ష్మయ్య మీడియాతో మాట్లాడుతూ తను సమయానికే వచ్చేవాడినని ఓ స్వతంత్ర అభ్యర్థి తనను క్యాంపుకు తరలించడం వల్ల సమయానికి హాజరు కాలేక పోయానని అన్నారు. రానున్న రెండు రోజుల్లో అధికారుల సహకారంతో ప్రమాణ స్వీకారం చేస్తానని తెలిపారు.

**ప్రమాణ స్వీకార కార్యక్రమానికి గైర్హాజరన బిజెపి కౌన్సిలర్లు :**

మున్సిపల్ ఎన్నికల అనంతరం నిర్వహించే ప్రమాణ స్వీకార కార్యక్రమంకు, చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కార్యక్రమానికి బిజెపి నుంచి గెలిచిన నలుగురు కౌన్సిలర్లు గైర్హాజరయ్యారు. మొదట బిఆర్ఎస్, బిజెపి సమన్వయంతో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక చేయలని మంతనాలు చేసినప్పటికీ చర్చలు విఫలమయ్యాయి. ఏది ఏమైనప్పటికీ చైర్మన్ ఎన్నికల్లో బిజెపి మద్దతు లేకుండానే ఏకగ్రీవ ఎన్నికతో చైర్మన్ ఎన్నిక పూర్తయింది.



# కన్నుల పండువగా...కల్యాణ మహోత్సవం

## మామిడిపల్లిలో ఘనంగా శివపార్వతుల కల్యాణం

## శాశ్వత అన్నదాత కమిటీతో భక్తులకు అన్నదానం





**కోనరావుపేట, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి ):**

కొనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో శ్రీమహాదేవ శివాలయంలో శివపార్వతుల కల్యాణ మహోత్సవం అత్యంత కన్నులపండువగా నిర్వహించారు. అలయ కమిటీ అధ్వర్యంలో కల్యాణ వేదికను మామిడితోరణాలు, రంగు రంగుల పూలతో అత్యంత సుందరంగా ముస్తాబు చేశారు. సర్పంచ్ పన్నాల లక్ష్మారెడ్డి, విజయ దంపతులు స్వామివారికి తీసుకువచ్చిన పట్టువస్త్రాలతో అర్చకులు తిరునహరి కృష్ణ, లక్ష్మణ్‌లు ఉత్సవమూర్తులకు పట్టువస్త్రాలను అలంకరించారు. అనంతరం స్వామివారి ఎదుర్కొలు ఘట్టాన్ని నిర్వహించి, భక్తుల జేజేద్వానాల మధ్య మంగళవాయిద్యాలు, మేళాతాళాలు, వేదమంత్రోచ్చరణాలతో ఉత్సవమూర్తులను కల్యాణ మండపానికి తీసుకువెళ్లి ఆశీనులు చేశారు. అలయ కమిటీ సభ్యులు, స్వామివారి వైపు, వేదాపండితులు అమ్మవారి వైపు ఉండి స్వామివారి కల్యాణ తంతును నిర్వహించారు. అనంతరం వేదామంత్రోచ్చరణ, భక్తుల శివనామస్మరణ మధ్య స్వామివారు అమ్మవారి మెడలో మంగళ్యాధారణ చేశారు. ఈ కల్యాణ వేడుకకు గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కల్యాణాన్ని కనులారా వీక్షించారు. భక్తులు వెంట తెచ్చుకున్న కట్నాకానుకలను స్వామివారికి సమర్పించి కుటుంబ సమేతంగా మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే ఆలయ కమిటీ, శాశ్వత అన్నదాత ఆలయ కమిటీ సహకారంతో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. శాశ్వత దాతలకు ఆలయ కమిటీ సభ్యులు శాలువతో సన్మానించి, ప్రసాదాన్ని అందజేశారు. ఇక్కడ ఆలయ కమిటీ చైర్మన్ తీపిరెడ్డి మల్లారెడ్డి, శాశ్వత అన్నదాత ఆలయ కమిటీ తీపిరెడ్డి శ్రీనివాస్రెడ్డి, సర్పంచ్ పన్నాల లక్ష్మారెడ్డి , అర్చకులు బాపురెడ్డి, మాజీ సర్పంచ్‌లు పన్నాల విజయ, కొక్కుల భారత, ఉపసర్పంచ్ కాసర్ల పవిత్ర, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# యాగంటి క్షేత్రనికి భారీ విరాళాలు... దండుగుల నాగేష్ సేవా గుణం

**సైదాపూర్ , ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి ):**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన కర్నూల్ జిల్లా యాగంటి లో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని . సైదాపూర్ మండలం ఎలబోతారం గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త దండగుల నగేష్ వీరి తల్లిదండ్రుల (క్రీశే) రాములమ్మ గాలయ్య పేరుపైన యాగంటి స్వామి వారికి సుమారు 6:30 కిలోల వెండి కవచన్నీ అంచనా విలువ 20 లక్షల విలువైన కవచాన్నిస్వామి వారికి సమర్పించారు. కార్యక్రమానికి విచ్చేసిన నంద్యాలనియోజకవర్గం మాజీ శాసనసభ్యులు రాం భూపాల్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన సంఘం ఉపాధ్యక్షుడు కాటసాని శివ నర్సింహారెడ్డి , యాగంటి దేవాదాయ ఈవో పాండురంగారెడ్డి మరియు యాగంటి చైర్మన్ మౌళేశ్వర్ రెడ్డి బనగానపల్లె నియోజకవర్గం కాటసాని రాంరెడ్డి, యాగంటి బసవన్న గోశాల నిర్వాహకులు వెంకటేష్, దేవస్థాన మాజీ చైర్మన్ బుచ్చిరెడ్డి, రూపని నరసింహ నమిన్ల రాజేశ్వరరావు ఆధ్వర్యంలో చేయడం జరిగినది. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, తన ఉదార స్వభావాన్ని చాటుకుంటూ భక్తుల కోసం సుమారు 1500 లీటర్ల చల్లని మజ్జిగను పంపిణీ చేశారు.



ఆధ్యాత్మిక ప్రవచనాలు వినడానికి వచ్చిన వేలాది మంది భక్తులు ఈ చల్లని మజ్జిగతో తమ దాహార్తిని తీర్చుకున్నారు. కేవలం పారిశ్రామిక వేత్తగానే కాకుండా, యాగంటి క్షేత్ర అభివృద్ధిలో మరియు భక్తుల సౌకర్యార్థం నాగేష్ గారు నిరంతరం శ్రమిస్తున్నారు., తోటి వారికి సేవ చేయడమే పరమార్ధమని నమ్మి, ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన దండుగుల నాగేష్ గారికి అర్చకులు భక్తులు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. గోశాల ప్రతి నిధులు, ఆలయ సిబ్బంది, ప్రముఖులు పాల్గొని నాగేష్‌ని ఘనంగా సత్కరించారు.

# మేయర్ ఎన్నికలకు కట్టుదిట్టమైన బందోబస్తు

## రామగుండం మున్సిపల్ కార్యాలయంలో పోలీసుల పర్యవేక్షణ

**ఎన్టీపీసీ, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి ):**



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల సందర్భంగా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్‌లు కలిసి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బందోబస్తును పరిశీలించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా సాగేలా సమగ్ర భద్రతా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అన్ని కోణాల్లో పర్యవేక్షణ కొనసాగుతున్నదని చెప్పారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలోని ఇతర మున్సిపాలిటీల్లో కూడా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ బందోబస్తులో గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని టూటౌన్ సీఐ ప్రసాద్, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ



**గంభీరావుపేట, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి ):**

గంభీరావుపట మండలం కేంద్రంలో గత 20 రోజుల క్రితం టి యు డబ్ల్యూ జే ఐ జేయు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అబ్దుల్ రహీం తల్లి మృతి చెందిన విషయం తెలుసుకొని సోమవారం రోజున మాజీ కే డి సి సి బి చైర్మన్ కొండూరి రవీందర్ రావు అబ్దుల్ రహీం కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. సముద్ర లింగపూర్ గ్రామంలో భూమయ్య గారి తల్లి చనిపోగా వారి చిత్ర పటానికి నివ్వాలి అర్పించి, వారి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట ముస్తఫా నగర్ ఉపసర్పంచ్ శివంది దేవేందర్, వార్డు సభ్యులు వీరబోయిన రమేష్ పాల్గొన్నారు.

# యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**ముత్తారం, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి ):**

యాదవ సంఘం మరియు యాదవ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ముత్తారం మండల కేంద్రంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ ముత్తారం మండల అధ్యక్షులు కాసు తిరుపతి యాదవ్,మండల యువత అధ్యక్షులు చెల్కల యుగేందర్ యాదవ్,యాదవ సంఘం నాయకులు పాల్గొని క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవ సంఘం ఐక్యత, సామాజిక సేవా కార్యక్రమాల విస్తరణ లక్ష్యంగా సంఘం పనిచేస్తుందని,విద్య,ఉపాధి సేవా కార్యక్రమాల్లో పురోగతికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు మారేడుగొండ రాజన్న,బక్కతట్ల కుమార్, మండల ప్రధాన కార్యదర్శి,కేషనపల్లి ఉపసర్పంచ్ సింగనవేన సదయ్య, యాదవ సంఘం నాయకులు బక్కతట్ల కుమార్, నూనేటి కృష్ణ,తాత పొచమళ్ళు, రవికుమార్, మారేడుగొండ సమ్మయ్య, టి.తిరుపతి,పెద్ద రాజమల్లు, కిరణ్, రాజశేఖర్, దేవేందర్‌లు పాల్గొని విజయవంతం చేశారు.

# గ్రామ అభివృద్ధి నా ధ్యేయం

## కొత్తూరు సర్పంచ్ భూక్య సంగీత



**ధర్మారం, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి ):**

మండలంలోని కొత్తూరు గ్రామంలో సర్పంచ్ భూక్య సంగీత ఆంజనేయులు ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. గ్రామంలోని కచ్చీర్ తెనుగువాడ నుండి బోయపల్లెకు వెళ్లే రోడ్డు సరిగా లేకపోవడంతో స్థానిక ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. దీంతో సర్పంచ్ సంగీత ప్రత్యేక చొరవ తీసుకొని పాలకవర్గ సభ్యులతో కలిసి సోమవారం పనులు చేపట్టారు. ఈ సందర్భంగా అక్కడ వరద నీరు వెళ్లేందుకు వీలుగా రెండు పైపులను ఏర్పాటు చేసి మట్టి పోయించి రహదారిని మెరుగుపరిచారు. గ్రామంలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని సర్పంచ్ సంగీత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సామల నాగభూషణం,వార్డు సభ్యులు భూతగడ్డల పుష్పలత సురేష్,గుగులోత్ ఆంజనేయులు,యువ నాయకులు పాల్గొన్నారు.

# బల్దియాపై ఎగిరిన కాషాయం జెండా

- మేయర్‌గా కోలగాని శ్రీనివాస్
- డిప్యూటీ మేయర్‌గా సునీల్ రావు
- మేయర్‌గా సామాన్య కార్యకర్తకు దక్కిన గౌరవం
- నగరం లో బిజెపి శ్రేణుల సంబరాలు
- బండికి ధన్యవాదాలు తెలిపిన మేయర్,డిప్యూటీ మేయర్




**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి ):** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మేయర్ పదవి సామాన్య కార్యకర్తకు దక్కింది. బీజేపీ పక్షాన 2వ డివిజన్ కార్పొరేటర్ కోలగాని శ్రీనివాస్ మేయర్ గా ఎన్నికయ్యారు. డిప్యూటీ మేయర్‌గా మాజీ మేయర్ సునీల్ రావు ఎంపికయ్యారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు అధికారికంగా వారి పేర్లను ఖరారు చేశారు.

**ఓటింగ్ ఫలితాలు**

మేయర్ ఎన్నికలో కోలగాని శ్రీనివాస్‌కు 34 ఓట్లు లభించగా, కాంగ్రెస్ ప్రతిపాదించిన ఆకుల నర్మదకు 22 ఓట్లు మాత్రమే వచ్చాయి. కాంగ్రెస్ కార్పొరేటర్లు అనూహ్యంగా ఆకుల నర్మద పేరును ప్రతిపాదించగా, మజ్లిస్, ఏఐ ఎఫ్‌బీ సభ్యులు మద్దతు ఇచ్చా రు. బీఆర్ఎస్ కార్పొరేటర్లు సభలో ఉన్నప్పటికీ తటస్థంగా వ్యవహరించారు. డిప్యూటీ మేయర్ పదవికి సునీల్ రావుకు మెజారిటీ లభించగా,


డిప్యూటీ మేయర్ సునీల్ రావు

కాంగ్రెస్-మజ్లిస్ అభ్యర్థి హీనా అఫ్రీన్‌కు 22 ఓట్లు మాత్రమే వచ్చాయి.

**బీజేపీ సమావేశం ఏకగ్రీవ ఆమోదం**

నగరంలోని వి.కన్వెన్షన్ హాల్‌లో బీజేపీ కార్పొరేటర్ల సమావేశం జరిగింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సమక్షంలో పార్టీ హైకమాండ్ నిర్ణయాన్ని జిల్లా ఇన్‌చార్జి డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి వెల్లడించారు. 39వ డివిజన్ కార్పొరేటర్ మాసం గణేశ్ కోలగాని శ్రీనివాస్ పేరును ప్రతిపాదించారు. 62వ డివిజన్ కార్పొరేటర్ పెద్దపల్లి శ్రీలేఖ బలపర్చారు. డిప్యూటీ మేయర్‌గా సునీల్ రావు పేరును సోమిడి వేణు ప్రసాద్ ప్రతిపాదించగా, బండారి వేణు మద్దతు తెలిపారు. అన్ని బీజేపీ కార్పొరేటర్లు చప్పట్లతో ఏకగ్రీవంగా ఆమోదించారు.

**నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపిన కోలగాని**

ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావులకు కృతజ్ఞతలు తెలిపారు.

**బండి సంజయ్ అభినందనలు**

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, కోలగాని ఎంపికపై సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర నాయకత్వం అందించిన సహకారం, లీగల్ సాయం ఎనలేనిదని పేర్కొన్నారు.

**సామాన్య కార్యకర్త నుంచి మేయర్ దాకా**



37 ఏళ్ల కోలగాని శ్రీనివాస్ రాజకీయ ప్రస్థానం ఏబీవీపీతో ప్రారంభమైంది. విద్యార్థి దశలోనే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్‌లో పనిచేసి, యువజన సమస్యలపై పోరాడారు. ఆపై భారతీయ జనతా యువ మోర్చాలో చురుకుగా పాల్గొన్నారు. సామాజిక సేవలోనూ ముందుంటూ,15 సార్లు రక్తదానం చేశారు.కరోనా కాలంలో సేవలకు 'రక్షక్ అవార్డు'ను అందుకున్నారు.ఎన్ఎస్ఎస్ ఉత్తమ వా లంటీర్ అవార్డు (కాకతీయ విశ్వవిద్యాలయం) 20142019: బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా, 20202025: కరీంనగర్ మున్సిపల్ కార్పొరేటర్ గా గెలిచారు. ఈ ఎన్నికల్లో 2 వ డివిజన్ నుండి పోటీ చేసి రెండవ సారి కార్పొరేటర్ గా ఎన్నికయ్యారు.

## విప్ ఆలస్యం వివాదం.. జిల్లా బీజేపీ అధ్యక్షుడి ఇంటిపై దాడి యత్నం

**మెట్‌పల్లిలో ఉద్రిక్తత నిందితులపై కేసు నమోదు**

**మెట్‌పల్లి, ఫిబ్రవరి 16, (ప్రజాజ్యోతి):** మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఎన్నిక అనంతరం పట్టణంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. జిల్లా బీజేపీ అధ్యక్షుడు రాచకొండ యాదగిరి ఆలస్యంగా విప్ జారీ చేయడం వల్ల బీజేపీ తరఫున చైర్మన్ పదవి దక్కే అవకాశం కోల్పోయామని భావించిన కొందరు పార్టీ కార్యకర్తలు ఆగ్రహానికి లోనయ్యారు. ఈ క్రమంలో పట్టణానికి చెందిన బొడ్ల రమేష్, బొడ్ల గౌతం, సుకేటి విజయ్, రానదీర్ మరియు మరికొంతమంది అనుచరులు కలిసి మధ్యాహ్నం రాచకొండ యాదగిరి నివాసానికి వెళ్లి దాడికి ప్రయత్నించినట్లు సమాచారం. అక్కడ ఉన్న కుర్చీలు ధ్వంసం చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. ఎలాంటి పెద్ద అపరిణామాలు చోటుచేసు కోకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. ఘటనపై రాచకొండ యాదగిరి కుమారుడు రాచకొండ రంజిత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులపై కేసు నమోదు చేసినట్లు మెట్‌పల్లి సబ్ ఇన్స్పెక్టర్ పి.కిరణ్ కుమార్ తెలిపారు.

## నేషనల్ హైవే రోడ్డు విస్తరణలో భూమి కోల్పోయిన రైతు ఆవేదన.

**భూమి కోల్పోయిన నిధులు రాలే..**

**అధికారుల నిర్లక్ష్యమే కారణం.**

**రైతు గొర్రె మహేష్..**



**ముత్తారం, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి ):** మండలంలోని మచ్చుపేట గ్రామానికి చెందిన రైతు నేషనల్ హైవే రోడ్డు క్రింద భూమి స్వాధీనపరుచుకున్నారు కానీ నిధులు మంజూరు కావడం లేదు అధికారులు డబ్బులు మంజూరు చేయడం లేదని రైతు గొర్రె మహేష్ తండ్రి స్వామి అనే రైతు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో రోడ్డు విస్తరణలో నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే లో భాగంగా లక్కారం గ్రామ శివారులోని నా సొంత భూమి 408 సర్వే నెంబర్ లో తన యొక్క సొంత భూమిని రోడ్డు విస్తరణ నిమిత్తం తీసుకున్నారని ఇట్టి భూమిలో పైప్ లైన్లు బోర్లు ఉండేవన్నారు నష్టపరిహారం లో భాగంగా డబ్బులు చెల్లించాల్సి ఉండగా రెండు కిలోమీటర్ల మేర ఉన్న పైప్ లైన్లకు ఇప్పటివరకు నష్టపరిహారం చెల్లించలేదని పలుమార్లు అధికారులకు విన్నవించుకున్న నామమాత్రంగానే పరిశీలిస్తున్నారని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మాకు న్యాయం చేయగలరని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

## జగిత్యాల మున్సిపల్ ఛైర్‌పర్సన్ గాసమీండ్ల వాణి

**వైస్ ఛైర్ పర్సన్‌గా జీనత్ ఫర్వీన్ ఎన్నిక ...**

**రెండు రోజుల ఉత్కంఠ తెర, ఎట్టకేలకు ప్రశాంతంగా ఎన్నిక**





**జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):** జగిత్యాల మున్సిపల్ ఎన్నికల వేళ రెండు రోజులుగా జరుగుతున్న ఉత్కంఠ కు తెరపడింది, ఎట్టకేలకు ప్రశాంతంగా ఎన్నిక జరిగింది,రెండు రోజులుగా హైదరాబాదులో జరిగిన హైడ్రామాకు తెరపడింది, చైర్మన్ ఎన్నిక విషయంలో అధిష్టానం జోక్యం చేసుకోవడంతో ఫీల్డ్ కవర్లో పేరు ఖరారు చేసి పంపారు, అధిష్టానం షీల్డు కవర్లో డాక్టర్ సంజయ్‌కుమార్ వర్గానికి చెందిన సమీండ్ల వాణిని ఛైర్‌పర్సన్‌గా, మాజీ మంత్రి జీవన్‌రెడ్డి వర్గానికి చెందిన జీనత్ ఫర్వీన్‌ను వైస్ ఛైర్‌పర్సన్‌గా నియమించారు, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లకు విప్ జారీ చేయగా సమీండ్ల వాణికి 39 సభ్యులు ఓటు వేయగా, బిజెపి కౌన్సిలర్ కొండ అరుణకు 5 ఓట్లు లభించాయి, దీంతో వాణి ఎన్నిక లాంఛనమైంది, వైస్ ఛైర్ పర్సన్ గాజీనత్ ఫర్వీన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు..

## మెట్‌పల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగిరింది




**మెట్‌పల్లి, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహించిన రెండవ మున్సిపల్ సాధారణ ఎన్నికలలో భాగంగా నూతనంగా ఎన్నికైన మెట్‌పల్లి మున్సిపాలిటీకి చెందిన 26 వార్డుల కౌన్సిలర్లు సోమవారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ప్రమాణ స్వీకారం అనంతరం చైర్‌పర్సన్ మరియు వైస్ చైర్‌పర్సన్ ఎన్నిక కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 17వ వార్డు కౌన్సిలర్ మైలారపు లింబాద్రిని చైర్‌పర్సన్‌గా, 1వ వార్డు కౌన్సిలర్ ఓంకారి నవీన్‌ను వైస్ చైర్‌పర్సన్‌గా సభ్యుల ఏకగ్రీవ నిర్ణయంతో ఎన్నుకున్నారు. జిల్లా కలెక్టర్ నియమించిన అధికారి నక్క శ్రీనివాస్ (ఆర్డీఓ) ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మరియు సహాయ జిల్లా ఎన్నికల అధికారి పి. మోహన్ పాల్గొన్నారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించారు. నూతన పాలకవర్గం బాధ్యతలు స్వీకరించిన అనంతరం పట్టణాభివృద్ధికి కట్టుబడి పని చేస్తామని చైర్‌పర్సన్ మైలారపు లింబాద్రి తెలిపారు. వైస్ చైర్‌పర్సన్ ఓంకారి నవీన్ మాట్లాడుతూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా సేవలు అందిస్తామని అన్నారు.

## కట్టుదిట్టమైన భద్రత మధ్య చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నిక




**చొప్పదండి, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి ):** చొప్పదండి మున్సిపల్ చైర్పర్సన్ ,వైస్ చైర్ పర్సన్ ఎన్నికలు సోమవారం కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య ప్రశాంతంగా జరిగాయి. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మున్సిపల్ కమిషనర్ టీ. మనోహర్, ప్రత్యేక ప్రిసైడింగ్ అధికారి వి. జగదీశ్వర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం చైర్పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో భాగంగా చైర్ పర్సన్ ఎన్నికల నిమిత్తం ఒకటో వార్డు సభ్యురాలు వద్దూరి సరిత, వైస్ చైర్ పర్సన్ గా పెరుమాండ్ల మానస అభ్యర్థిత్వంలు ఖరారు చేస్తూ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి విప్ జారీ చేశారు. కాగా వైస్ చైర్పర్సన్ గా ఎనిమిదవ వార్డు సభ్యుడు రాజు(బిజెపి) పోటీలో నిలిచారు. చైర్పర్సన్ ఎన్నిక నిర్వహించగా ఒక్కరు మాత్రమే బరిలో ఉన్నందున కాంగ్రెస్కు చెందిన పదిమంది సభ్యులు ,ఒక బిఆర్ఎస్ సభ్యురాలు, ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతులు ఎత్తి మద్దతు ప్రకటించారు. దీంతో ఒకటో వార్డు కౌన్సిలర్ వద్దూరి సరిత చైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు. కాగా వైస్ చైర్ పర్సన్ ఎన్నిక నిమిత్తం నిర్వహించిన ఎన్నికలలో కాంగ్రెస్కు చెందిన పదిమంది సభ్యులు, ఒక బిఆర్ఎస్ సభ్యురాలు, ఎక్స్ అఫీషియో సభ్యులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతులు ఎత్తే పద్ధతిలో మద్దతు ప్రకటించగా 14 వ వార్డు కౌన్సిలర్ పెరుమాండ్ల మానస వైస్ చైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు. పోటీలో ఉన్న బిజెపికి చెందిన రాజుకు ముగ్గురు సభ్యుల మద్దతు మాత్రమే లభించింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్, సిఐ ప్రదీప్ కుమార్, ఎస్సై నరేష్ రెడ్డి, ఏఈ నరేష్ ,డిపిఓ తిరుపతమ్మ ,సీనియర్ అకౌంటెంట్ నరేందర్, డిప్యూటీ తాహసిల్దార్ మన్విత్ సింగ్, ఎంపీఓ రాజగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అవార్డుల కన్నా సేవే గొప్పదని నిరూపించిన బొంతగోపాల్ రావు జీవితం



## తిమ్మాపూర్ గ్రామాభివృద్ధికి అంకితమైన ఆదర్శ వ్యక్తిత్వం

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి ):
గ్రామీణ అభివృద్ధి సాంఘిక సంక్షేమం సంఘ సేవ మరియు రాజకీయ చైతన్యాన్ని తన జీవిత లక్ష్యంగా మలుచుకున్న వ్యక్తి బొంత గోపాల్ రావు .ఆయన 1941 నవంబర్ 24న రాచర్ల తిమ్మాపూర్ గ్రామంలో జన్మించారు. పల్లె వాతావరణంలో పెరిగిన ఆయనకు చిన్నతనం నుంచి గ్రామ సమస్యల పట్ల మమకారం పెరిగింది.

### విద్యతోనే సేవా బాట...

గోపాల్ రావు తన నాన్న రంగారావు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ కావడంతో 1958లో హనుమకొండ లస్కర్ బజార్ హైస్కూల్లో పదవ తరగతి పూర్తి చేశారు. చదువుకునే రోజుల నుంచి ఆయనలో నాయకత్వ లక్షణాలు స్పష్టంగా కనిపించినవి అదే సమయంలో పాఠశాలలో స్టడీ రూమ్ నిర్మాణము కోసము వివిధ సంఘాల నాయకులను ఆర్థిక సంస్థలను కలుపుకొని విరాళాలు సేకరించి నిర్మించడంలో కీలక పాత్ర పోషించారు. 1958 నుంచి 1962 వరకు హైదరాబాదులోని నేషనల్ సర్వీస్ కాలేజీలో పియుసి పూర్తిచేసి ఆయన ,1964 ఉస్మానియా యూనివర్సిటీలో జువాలజీ ,బాటని విభాగాల్లో బీఎస్సీ పూర్తి చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో చదువుకునే సమయంలో కళాశాల అసోసియేషన్ అధ్యక్షుడుగా వ్యవహరించి అనేక సాంస్కృతిక కార్యక్రమాలను సెమినార్లను నిర్వహించారు .ఆ కాలంలో జవహర్లాల్ నెహ్రూ వంటి ప్రముఖులను స్వాగతించిన ఘనత ఆయనకు దక్కింది.

### ఉద్యోగం కంటే వ్యవసాయమే గొప్పదని భావించి

ఉద్యోగ అవకాశాలు ఉన్నప్పటికీ, పల్లెపై ఉన్న మమకారంతో గోపాల్ రావు ఉద్యోగాన్ని చేపట్టలేదు. గ్రామీణ ప్రాంతాల్లో ఆదర్శ వ్యవసాయం చేయాలని సంకల్పంతో తిమ్మాపూర్ లో సేంద్రియ వ్యవసాయాన్ని ప్రారంభించి. రైతులకు ప్రేరణగా నిలిచారు. తన సమకాలికులు ఎందరో ఉన్నత ఉద్యోగాల్లో రిటైర్డ్ అయ్యారు కూడా గ్రామీణ ప్రాంతాల్లో ఆదర్శ వ్యవహార సాయం చేయాలని సంకల్పంతో రాచర్ల తిమ్మాపూర్ గ్రామంలో సేంద్రియ వ్యవసాయాన్ని ప్రారంభించి రైతులకు ప్రేరణగా నిలిచారు

### సింగిల్ విండో చైర్మన్ గా 17 ఏళ్ల సేవ

1987 నుంచి 3 పర్యాయాలు సింగిల్ విండో చైర్మన్ గా ఎన్నికై మొత్తం 17 సంవత్సరాల పాటు ఆ బాధ్యతను నిర్వహించారు. ఈ కాలంలో రైతుల సమస్యలను పరి ష్కార ం, రుణ సౌకర్యం, వ్యవసాయ అభివృద్ధి కృషి చేశారు. ట్రాక్టర్లు అధునాతన పైన పనిముట్లను ఇప్పిం చారు.

### బస్సు రవాణా టెలికాం రంగాల్లోనూ సేవలు

కామారెడ్డి సిరిసిల్ల ప్రాంతాల్లో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి 12 ఎకరాల భూమిని అందించడంలో సహకరించారు .అలాగే ఎల్లారెడ్డిపేటలోని బిఎస్ఎన్ఎల్ టవర్ నిర్మాణానికి గ్రామీణ ప్రాంతాల టెలికాం సేవలను అందించేందుకు టెలిగ్రామ్ చీఫ్ హనుమాన్ చౌదరితో కలిసి అనేక టెలిగ్రామ్ ఎక్స్ఛేంజి లకు సమస్యలకు కలిసి కృషి చేశారు.

### అవార్డు లేకున్నా ప్రజల హృదయాల్లో స్థానం

ఇంతటి సేవలు చేసినప్పటికీ గోపాల్ రావు ఇప్పటి వరకు ఎలాంటి అవార్డులు బహుమతులు ఆశించలేదు. డబ్బులు , పదవులు కాకుండా ప్రజల సంక్షేమమే తన లక్ష్యమని నిరూపించిన ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుంది. గ్రామం కోసం ,సమాజం కోసం, దేశం కోసం నిశ్శబ్దంగా పనిచేసిన గోపాలరావు సేవలు అభినందనీయం చెప్పడంలో సందేశం లేదని గ్రామాల వారు మాట్లాడుకుంటారు. గోపాల్ రావు ప్రజా జ్యోతి ముట్టించినప్పుడు జీవితం లో చివరి దశలో కొడుకు శ్రీనివాసరావు అకాల మరణం భార్య అంజలి కరోనాతో మరణంతో బాధ తప్ప ప్రజాసేవలో ఎంతో ఆనందాన్ని ఇచ్చింది అని భావోద్వేగాన్ని వ్యక్తం చేశారు. ఈ కురువృద్ధ రాజకీయ సాంఘిక సేవకునికి ప్రజా జ్యోతి ప్రత్యేక శు భాభినందనలు.

### గ్రామ అభివృద్ధిలో చెరగని ముద్ర





తిమ్మాపూర్ బస్సు స్టాండ్ చౌరస్తా సౌకర్యాలు లేని రోజుల్లో జిల్లా కలెక్టర్‌ను కలిసి మర్రి చెట్లను నాటించడము, తాగునీరుకు బోరింగ్ వేయించడం, రహదారికు ఇరువైపుల చెట్లు నాటించాడు, తద్వారా చెట్ల సంరక్షణ బాధ్యతను నిర్వహించారు తిమ్మాపూర్ స్టేజి కనపడాలని ఉద్దేశంతో బోర్డులు, సైన్ బోర్డులు, వేయించడం. అదేవిధంగా గొల్లపెల్లి, తిమ్మాపూర్ గ్రామస్తులకు ఎక్స్ప్రెస్ బస్టాప్ ను ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారు. 1975లో టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ కోసం 12 గుంటల భూమి స్వచ్ఛందంగా విరాళంగా ఇచ్చాడు. ఆ భూమిని భారత రాష్ట్రపతి పేరా దాన పత్రంగా రాసి రిజిస్ట్రేషన్ చేయించారు. అనంతరం తిమ్మాపూర్ టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ ను మంజూరు చేయించారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గదుల కొరత ఉందని తెలుసుకొని జర్మన్ సేవ్ సంస్థ ద్వారా తన క్లాస్మేట్ చెన్నమనేని వెంకటేశ్వరరావు సహకారంతో తిమ్మాపూర్ లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు అదనపు రెండు గదుల నిర్మించారు.

# గోదావరి పుష్కరాలకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్..




జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):
జగిత్యాల కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించినసమావేశంలో జూలై లో రానున్నగోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహించేందుకు రెవి న్యూ, మున్సిపల్, పంచాయతీ రాజ్ ఇంజ నీరింగ్, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్, దేవాదాయ శాఖ, విద్యుత్ శాఖ, మరియు సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ పుష్కరాలకు ముందస్తు ఏర్పాట్లకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల వారిగా అధికా రులను పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయడానికి అవసరమైన ఎలాంటి ముం దస్తు చర్యలు మరియు ప్రణాళికల తయారు చేసిన అంశాల గుర్తు అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలోని గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి ముఖ్యంగా ధర్మపురి, కోటిలింగాల ఆలయాలకుప్రాధాన్యతనిచ్చి మాస్ట ర్ ప్లాన్ రూపొందించాలని సంబంధించిన అధికారులను ఆదేశించారు. పుష్కరాల ఏర్పాట్లు, రాబోయే భక్తుల రద్దీని అంచనా వేసుకొని మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. ఇదివరకు సమర్పించిన నివేది కలను మండలం స్థాయిలో మరొకసారి సమీక్షిం చి వారం రోజుల్లో పూర్తి స్థాయిలో సమగ్ర నివేదికలను అందించాలని అధికారులను ఆదేశించారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా తగు సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. 2027లో జులై నెలలో ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలకు శాశ్వతమైన అన్ని రకాల మౌలిక వసతులు, ఆలయాల అభివృద్ధి మరియు చేపట్టబోయే అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రవేశించే గోదావరి నది తీరం వెంట ప్రాంతాల్లో పుష్కర ఘాట్లను మరియు నూతనంగా అవసరం ఉన్న చోట్ల పుష్కర ఘట్లు ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉంటుందని అధికారులకు సూచించారు. పుష్కర స్నానాలకు వీలుగా ఉండే గోదావరి తీర ప్రాంతాలను అభివృద్ధి చేయాలని చెప్పారు. ఒకే రోజు రెండు లక్షలకు పైన భక్తులు పుష్కర ఘాట్లకు తరలివచ్చినా ఇబ్బంది లేకుండా రోడ్లు, రహదారుల నిర్మాణంతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వాహనాల పార్కింగ్, తాగు నీరు, స్నానాల ఘాట్లతో పాటు భక్తులకు అవసరమైన వసతి సదుపాయాలన్నీ ఉండేలా ప్లాన్ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు బి.ఎస్. లత, బి. రాజ గౌడ్ , ఆర్డీవో, డిఎస్పీ ( ఎస్బి ) , జిల్లా సంబంధిత శాఖల ఎస్ ఈ, ఈఈ, డిఈ లు, కలెక్టరేట్ ఏవో, ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్, ధర్మపురి ఆలయ ఈ వో మరియు తదితరులు పాల్గొన్నారు.

# జీవన్ రెడ్డికి మరో సారి...

## ఎమ్మెల్యే సంజయ్ వర్గానికి జగిత్యాల పీఠం ... తీవ్ర అసంతృప్తిలో జీవన్ రెడ్డి వర్గం ..



జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):
జగిత్యాల్ మున్సిపల్ చైర్పర్సన్ ఎన్నికల్లో సీనియర్ నేత జీవన్ రెడ్డి ప్రతిపాదనలు కాదని,ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గానికి చెందిన సమీన్ల వాణిని అధిష్ఠానం ఖరారు చేయడం జీవన్ రెడ్డి వర్గాన్ని విస్మయానికి గురి చేసింది, ఈ విషయంలో జీవన్ రెడ్డి తీవ్ర అసంతృప్తితో ఉండగా ,కార్యకర్తలు షాక్ లో ఉన్నారు,దీంతో వర్గ పోరు మరింత ముదిరింది, గత కొంతకాలంగా మున్సిపల్ పీఠం దక్కించుకోవడానికి సీనియర్ నేత జీవన్ రెడ్డి పలు విధాలుగా ప్రయత్నాలు చేశాడు, ఒకదశలో టికెట్లు రాని తన అనుచరులను స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేయించి అన్ని తానై ప్రచారం చేసి గెలిపించారు, ఆయిన అధిష్ఠానం ఈ సీనియర్ నేతను కరుణించలేదు, సంజయ్ కుమార్ ప్రధాన అనుచరుల అయిన వాణి ని ఎన్నిక చేయడం సీనియర్ నేతకు షాక్ తగిలింది, దీంతో మున్సిపల్ పీఠం దక్కించుకొని జగిత్యాలలో,ఇటు పార్టీలో పట్టు సాధించాలి అనుకున్న నేతకు ఈ విషయం మింగుడు పడటం లేదు, అంతేకాకుండా ఈ విషయంలో కార్యకర్తలు అసంతృప్తితో రగిలిపోతున్నారు, దశాబ్దాలుగా పార్టీని నమ్ముకుని ఉన్న సీనియర్ నేతను కాదని వలస నేతకు ప్రాధాన్యత ఇవ్వడాన్ని పాత కాంగ్రెస్ కార్యకర్తలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు, జగిత్యాల లో 40 సీట్లు సాధించాల్సిన చోట 20 సీట్లు సాధించడం ఎమ్మెల్యే సంజయ్ కారణమని బహిరంగంగా విమర్శించిన,అటు అధిష్టానానికి ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే వర్గానికి ప్రాధాన్యత ఇవ్వడం జీవన్ రెడ్డితట్టుకోలేకపోతున్నాడు, ఈ వర్గ పోరుతో ముందు ముందు పార్టీ మనుగడ ఎలా ఉంటుందో చూడాలి మరి...

# హుజురాబాద్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా

### చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్‌లుగా రోంటాల సుహాసిని, గూడూరి అంజలి

### చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను బహిష్కరించిన బిఆర్ఎస్

### ప్రమాణ స్వీకారానికి బిజెపి గైర్హాజర్



మున్సిపల్ చైర్ పర్సన్ రోంటాల సుహాసిని



వైస్ చైర్ పర్సన్ గూడూరి అంజలి

**హుజురాబాద్, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి ):**

హుజురాబాద్ మునిసిపాలిటీ కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు 16 మంది గెలుపొందగా, స్వతంత్ర అభ్యర్థి మద్దతు ప్రకటించగా చైర్ పర్సన్, వైస్ చైర్పర్సన్ ఎన్నిక సజావుగా సాగింది. ఈ ఎన్నిక డిఆర్డి ఓ శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. చైర్మన్ గా రోంటాల సుహాసిని (30 వ వార్డు కౌన్సిలర్)ని 11వ వార్డు కౌన్సిలర్ జున్నోజు భాస్కర్ ప్రతిపాదించగా 29వ వార్డు కౌన్సిలర్ బోరగాల మొగిలి బలపరిచారు. కాంగ్రెస్ కు పూర్తిస్థాయి ఫోరం ఉండడంతో చైర్మన్ ఎన్నిక ఏకగ్రీవం అయింది. వైస్ చైర్ పర్సన్‌గా గూడూరి అంజలి (8వ వార్డు కౌన్సిలర్)ను 28వ వార్డు కౌన్సిలర్ తాళ్లపల్లి రమేష్ ప్రతిపాదించగా, 14వ వార్డు కౌన్సిలర్ వజ్జపల్లి వెంకటేశ్వర్లు బలపరిచారు. కాంగ్రెస్ కు పూర్తిస్థాయిలో ఫోరం ఉండడంతో ఈ ఎన్నిక సైతం ఏకగ్రీవము అయింది.

**చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నికను బహిష్కరించిన బిఆర్ఎస్ కౌన్సిలర్లు**

చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నికను బిఆర్ఎస్ కౌన్సిలర్లు బహిష్కరించారు. స్ట్రాంగ్ రూమ్ తాళం పోవడం వెనుక కుట్ర దాగుందని, ఈ విషయంపై పూర్తిస్థాయిలో విచారణ చేసిన తర్వాతనే చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నిక జరగాలని బిఆర్ఎస్ కౌన్సిలర్లు అధికారులను నిలదీశారు. విచారణ జరిపించాలంటూ నినాదాలు చేస్తూ మున్సిపల్ కార్యాలయం నుండి బయటకు వెళ్లిపోయారు.



మున్సిపల్ కార్యాలయం ఎదుట నినాదాలు చేస్తున్న బిఆర్ఎస్ కౌన్సిలర్లు

**ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బిజెపి కౌన్సిలర్లు గైర్హాజర్**

హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించే ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బిజెపి కౌన్సిలర్ గైర్హాజరయ్యారు. బీజేపీ కౌన్సిలర్లు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాకపోవడం వెనుక అంతర్యం ఏమిటో అర్థం కావడంలేదని పలువురు చర్చించుకుంటున్నారు.

# రాయికల్ మున్సిపల్ పై జెండా ఎగురవేసిన బీఆర్ఎస్

### చైర్మన్‌గా కటకం రవీందర్, వైస్ చైర్‌పర్సన్‌గా తురుగ సౌజన్య శ్రీధర్ రెడ్డి

**రాయికల్, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):**





రాయికల్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ ఆధిపత్యం కొనసాగింది. మొత్తం 7 మంది కౌన్సిలర్ల మద్దతుతో మున్సిపల్ చైర్మన్‌గా కటకం రవీందర్, వైస్ చైర్‌పర్సన్‌గా తురుగ సౌజన్య శ్రీధర్ రెడ్డి ఎన్నికయ్యారు.ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో పూర్తయింది. ఎన్నిక అనంతరం నూతన చైర్మన్ కటకం రవీందర్ మాట్లాడుతూ, "రాయికల్ పురపాలిక రెండవ చైర్మన్‌గా ఎన్నిక కావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. నాపై విశ్వాసం ఉంచిన కౌన్సిలర్లు, పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు పట్టణ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు. పట్టణంలో తాగునీరు పారిశుధ్యం, రహదారులు వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తాను. అందరి సహకారంతో రాయికల్‌ను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాను" అని తెలిపారు. వైస్ చైర్‌పర్సన్ తురుగ సౌజన్య శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, "అధిక మెజార్టీతో గెలిపించి మా పై అభిమానం చాటిన రాయికల్ ప్రజలకు ధన్యవాదాలు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తాను. ముఖ్యంగా మహిళల సాధికారత స్వయం ఉపాధి అవకాశాల పెంపు సంక్షేమ కార్యక్రమాల అమలులో చురుకుగా వ్యవహరిస్తాను" అని చెప్పారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు నూతనంగా ఎన్నికైన చైర్మన్ వైస్ చైర్‌పర్సన్‌లకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో పట్టణ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.రాయికల్ పట్టణ ప్రజలు కూడా కొత్త నాయకత్వంపై ఆశాభావం వ్యక్తం చేస్తూ మౌలిక వసతుల విస్తరణ పారిశుధ్య మెరుగుదల ట్రాఫిక్ సమస్యల పరిష్కారం వంటి అంశాలపై దృష్టి సారించాలని కోరుతున్నారు.




# క్రీడా స్ఫూర్తి నింపుతున్న సీఎం కప్ పోటీలు



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలు సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పెద్దపల్లి జిల్లా స్థాయిలో కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ పోటీలు ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి జిల్లా డీవైఎస్ఓ అక్కపాక సురేష్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, పేట రాష్ట్ర బాధ్యులు శోభా రాణి, జిల్లా పేట అధ్యక్ష కార్యదర్శులు సురేందర్, దాసరి రమేష్ పాల్గొని పోటీలను ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా నిర్వహి స్తున్న సీఎం కప్ క్రీడా పోటీలు విద్యార్థులు, యువతలో క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు నిర్వహించబడు తున్నా యని, ఈ పోటీల ద్వారా దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి క్రీడాకారులను తయారు చేయడం లక్ష్యంగా సాగుతున్నాయని, చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని యువతను ప్రోత్సహించడమే సీఎం కప్ ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు. క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, ఇలాంటి పోటీలు భవిష్యత్ క్రీడాకారులను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. రాష్ట్ర ఒలంపిక్ ఈసీ మెంబర్ సిలివేరి మహేందర్, ఎస్‌జిఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్, కబడ్డీ అసోసి యేషన్ అధ్యక్షులు కర్ణాకర్, మండల ఎస్‌జిఎఫ్ కార్యదర్శి తాండ్ర ప్రణయ్, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రసాద్, శ్రీవాణి, సరోజ, స్వరూప, సంధ్య, వెంకటేష్,విష్ణు, జావిద్, మాధవి, వెంకటేష్, అజయ్, కుమార్, రాజేందర్, ఇక్బాల్, అజ్జు, గెల్లు మధుకర్, సత్యం పాల్గొన్నారు.

# పక్కాగా పారిశుధ్య పనులు

### ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్.



**వేములవాడ, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి ):**

మహా శివరాత్రి జాతర సందర్భంగా వేములవాడ పట్టణంతోపాటు జాతర ప్రాంతాల్లో పారిశుధ్య పనులు పక్కాగా పూర్తి చేయించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడలోని శివార్చన స్టేజీ, ఇతర పరిసర ప్రాంతాల్లో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో చెత్తాచెదారం నిలువ ఉండకుండా.. ఎప్పటికప్పుడు తరలించాలని సూచించారు. మిషన్ భగీరథ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని, నీటిని సరఫరా చేయాలని సూచించారు. కమాండ్ కంట్రోల్ రూంలో పరిశీలన,భీమేశ్వర సదన్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. డీఆర్డీఓ గీత, మిషన్ భగీరథ ఈఈ అన్వర్, తహసీల్దార్ జయంత్ కుమార్, ఎల్డీఎం మల్లికార్జున రావు పాల్గొన్నారు.

# బీజేపీ, కౌన్సిలర్ లకు సన్మానం.



**వేములవాడ, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి ):**

బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో గెలిచినమున్సిపల్, బిజెపి కౌన్సిలర్లను ఘనంగా సన్మానించిన బీజేపీ పట్టణ అధ్యక్షులు,రాపెల్లి శ్రీధర్, జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ. ఈసందర్భగా మాట్లాడుతూ బీజేపీపై నమ్మక నుంచి వేములవాడ పట్టణ ప్రజలు ప్ర ధాన ప్రతిపక్షంగా తీర్పునీయడం స్వాగతిస్తున్నామని మున్సిపల్, సమస్యలపై కొట్లాడుతూ ప్రజలకు అన్ని రకాల అండగా ఉంటు, పథకాలు అందేలాచేస్తామని అన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్పార్టీ వ్యతిరేకంగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలిపిస్తే వారు మళ్లీ కాంగ్రెస్ పార్టీకి మద్దతి ఇచ్చి ఓట్లువేసిన ప్రజల మనోభావాలను దెబ్బతీయడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ కౌన్సిలర్లు కుమ్మరి.శంకర్, కొండల్లేపు ము త్యం, రేగుల.రేణుక, బోనాల సాగరికశివ, మమిండ్ల.అమర్శలక్ష్మీరాజం, వంగల శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్, నాయకులు రేగుల మల్లికార్జున్, సటీ.మహేష్, రేగుల.శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమం

**కొనరావుపేట, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి ):**

రగుడు గుట్టపై వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ ఆవరణలో మహాశివరాత్రి సందర్భంగా భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాద భోజనాన్ని స్వీకరించారు ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమం ద్వారా ప్రతిభక్తునికి భోజనం అందజేయగా సేవా భావంతో సేవకులు ఈ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించారు అన్నదానం మహాదానం అన్న భావనతో ఈ కార్యక్రమం భక్తుల్లో ఆధ్యాత్మిక భావోద్వేగాలను పెంపొందించిందని నిర్వాహకులు తెలిపారు భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బండ శ్రీనివాస్, బండ సుదర్శన్ ,పబ్బ సుధాకర్, అభిలాష్ ,జయరాం, అగ్రహారం దేవస్థానం మాజీ డైరెక్టర్ సిద్ధంశెట్టి శ్రీనివాస్ గుప్తా,లు పాల్గొని భక్తులకు భోజన కార్యక్రమంలో సేవలందించారు

